విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 29, డిసెంబర్ 2024

ఎస్సీ వసతి గృహ మరమ్మత్తులకు రూ.29 లక్షలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్నవంగలి ఎస్సీ సంక్షేమ బాలుర వసతి గృహ మరమ్మత్తులకు రూ 29 లక్షలు మంజూరైనట్లు జిల్లా పంచాయతీ రాజ్ ఈఈ నాగరాజు తెలిపారు.శనివారం మండలం లోని చిన్నవంగలి ఎస్సీ వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం హాస్టల్ మరమ్మతులకు నిధులు మంజూరు చేసిందన్నారు.ఈ నిధులతో గదుల, మరగుదొడ్ల మరమ్మతులు త్వరలో చేబడుతామన్నారు. అనంతరం గ్రామంలో రూ 23 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు,డ్రైనేజి పనులను ఆయన పరిశీలించారు. చాగలమర్రి మండలంలోని 13 గ్రామాలలో పల్లె పండుగ క్రింద రూ 2.57 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టామన్నారు.పనులలో నాణ్యత లోపించకుండా పనులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమం లో డిఈ వెంకటరెడ్డి,ఏఈ కొండారెడ్డి,హాస్టల్ వార్డెన్ ఖాసీంలు పాల్గొన్నారు.

విజయోత్సవాల్లో సీపీఐ పతాకావిష్కరణ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : ఈనెల 26 నుండి 31 వరకు జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100 సంవత్సరాల విజయోత్సవాలలో భాగంగా శనివారం నంద్యాల పట్టణంలోని చాంద్ బాడలో శాఖా కార్యదర్శి ఎం.హబీబ్ బేగ్ పతాకావిష్కరణ చేశారు. ఈ పతాకావిష్కరణ కార్యక్రమంలో చాంద్ బడా సీపీఐ నాయకులు మాలి భాష, సెక్షవలి, మదర్ భాష, మా భాష, శివ మాబు, సుంకన్న,నాగయ్య, బుజ్జి, దిబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలం మహా క్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు దేశ నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకొని పవిత్ర పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు పోటీపడ్డారు సుమారు 70000 మంది పైగా భక్తులుస్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా.

వేగంగా పారిశుద్ధ్యం పనులు

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్ : మండలం కేంద్రంలోని గ్రామ సచివాలయం నుంచి పంచాయతీ కార్యదర్శి అక్బర్ ఆధ్వర్యంలో పరిశుద్ధ పనులు చేపట్టి కాలువలు శుభ్రం చేశారు. పారిశుద్ధ్యం పనులను సర్పంచ్ సంధ్య పర్యవేక్షించారు.

31న పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - రుద్రవరం : ఈనెల 31వ తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు.శనివారం ఆమె మాట్లాడుతూ జనవరి 1వ తేదీనూతన సంవత్సరం వేడుకలు ఉన్నందున ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ కార్యక్రమము ఒకరోజు ముందుగానే పంపిణీ డిసెంబర్ 31వ తేదీన పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఈ విషయమును ఆయాగ్రామాల లో పెన్షన్ దారులకు దండోరా మరియు టామ్ టామ్ ద్వారా తెలపాలన్నారు. 30 తేదీన పింఛన్లకు సంబంధించిన పెన్షన్ మొత్తమును డ్రా చేసుకొనవలసినదిగా ఎంపీడీవో తెలిపారు.

నాటు సారా స్థావరంపై దాడి

విశాలాంధ్ర- ఆత్మకూరు రూరల్: నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ యస్.రవికుమార్ ఆదేశాల మేరకు యస్.కిశోర్ కుమార్ ఆత్మకూరు ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అధ్వర్యములో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, పి.జగదీష్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, సిబ్బంధి కలిసి ఆత్మకూర్ మండల పరిధిలో గల నాగలూటి గూడెం గ్రామం శివారులోని అటవీ ప్రాంతములో నాటు సారాకి సిద్ధం చేసిన మొత్తం 2,700 వందల లీటర్ల బెల్లం ఊటను, ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారీ, అమ్మకాలకు పాల్పడినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని అయన అన్నారు.

నాటుసారా స్వాధీనం..వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - నందికొట్కూరు : కర్నూలు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ సూచనలతో శనివారం నందికొట్కూరు మండలం, దామగట్ల గ్రామంలో ఆకస్మికంగా జరిపిన దాడులలో నాటుసారా అమ్ముతున్న, షికారి అర్జున్ వద్ద, 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎక్సైజ్ సీఐ రామాంజ నేయులు నాయక్ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు. ఈ దాడులలో నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్.ఐ జఫ్రుల్లా, హెడ్ కానిస్టేబుళ్లు, శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబు ళ్లు శివన్న, సుధీర్ కుమార్, మధుప్రసాద్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర - ప్యాపిలి : ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారం కొరకుక రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ భారతి, టీడీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్ద పూజరల గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు రైతులు మా భూములు సాగు చేస్తున్నాము కానీ మా సమస్యలన్నీ ఆన్ లైన్‌లో లేవని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలకు నోచుకోలేదని ఎన్ని ప్రభుత్వాలు మారిన మేము అర్జీలు ఇస్తున్నామే కానీ మాసమస్యలు తీరలేదని రైతులు తాసిల్దార్ కు అర్జీలు ఇచ్చారు. ఇప్పటికైనా మా సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రమేష్, పురుషోత్తం, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా నరహరి సత్యనారాయణ

విశాలాంధ్ర- ఆత్మకూరు టౌన్: పట్టణంలోని అమ్మవారి శాలలో ఆత్మ కూరు అర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆత్మకూరు అర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా నరహరి సత్యనారాయణ ప్రమాణస్వీ కారం చేశారు. ప్రమాణస్వీకారానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

పట్టుకోండి.. చూద్దాం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల పరిధిలో నాటు సారా విక్రయాలు,రవాణా యదేక్షగా కొనసాగుతున్నాయి. ఒకవైపు ఎక్సైజ్ అధికారులు సార తయారీ, రవాణా, అమ్మకాలపై దాడులు నిర్వహిస్తున్న ఫలితం కనిపించడం లేదు. పగలే ప్రధాన రహదారులలో బైకులపై ఆయా గ్రామాలకు సారాను రవాణా దారులు చేరవేస్తున్నారు. మద్యం రేట్లను భారీగా తగ్గించినట్లు ప్రభుత్వం ఒకవైపు చెబుతున్న మందు ప్రియులు మాత్రం నాటు సారా వైపే మొగ్గు చూపుతున్నారు. గ్రామాలలో నాటుసార విక్రయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం జోరందుకుంది. కొన్ని గ్రామాల వైపు అధికారులు తొంగి చూడడం లేదన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈనెల 27వ తేదీన చింతలాయపల్లి ప్రధాన రహదారిలో పగలే నాటు సారా రవాణా చేస్తూ కనబడడంతో ప్రజలే విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ అపరాత్రో తెల్లవారుజామున నాటు సారా రవాణా జరుగుతుంది అని నేడు మాత్రం పగలే రవాణా కనపడుతున్నాడంతో గమనార్హం.

ఆయుధాల నైపుణ్యాలను పరీక్షించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కర్నూలు మండలం దిన్నేదేవరపాడు గ్రామ దగ్గర ఉన్న జగన్నాథ గట్టు సమీపంలోని ఫైరింగ్ రేంజ్‌లో జిల్లాలోని పోలీసు అధికారులు 2024 సంవత్సరంకు గాను ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా నేడు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని ఫిస్టల్ ద్వారా ఫైరింగ్ సాధన చేశారు. పోలీసు అధికారులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, జిల్లా సాయుధ బలగాల అడిషనల్ లెఫ్ట్ చంద్రబాబు, డిఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, రామంజి నాయక్, రవికుమార్ ,శ్రీనివాస్ లు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ శ్రీనివాసులు నాగభూషణం జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్‌పై మాటల యుద్ధం

వాడి వేడిగా కౌన్సిల్ సమావేశం..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల మునిసిపలిటి ప్రోటోకాల్‌పై మున్సిపల్ కమిషనర్, కౌన్సిల్ సభ్యుల మధ్య మాటల యుద్ధం సాగింది. నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కమిషనర్ నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ లో వాడి వేడిగా సమావేశం సాగింది. ఈ సందర్భంగా గత కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు అభివృద్ధి పనులకు టెండర్లు వేసి పన్నులు ప్రారంభించని, 25 శాతం మాత్రమే ఉన్న పనులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రద్దు చేశారు. అలాగే అజెండాలో విసి నగర్, దేవనగర్,శ్యామ్ నగర్, మూలసాగరం, సాయిబాబా నగర్, నౌమన్ నగర్, రైల్వే స్టేషన్, ఎల్ ఐసి కార్యాలయం వరకు ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారం 50 అడుగుల రోడ్డుకు కౌన్సిల్ ఆమోదం తెలపడంతో వాడి వేడిగా వాగ్వివాదం జరిగింది. అనంతరం మెజారిటీ సభ్యుల సూచన మేరకు అంశాన్ని ఆమోదించారు. ప్రస్తుతమున్న ఇల్లు 10 అడుగుల మేర పోనున్నాయని,పేదల ఇళ్లపై జాలి చూపండని స్థానిక కౌన్సిలర్లు చంద్రశేఖర్, మాబు వలిలు తెలిపినా పట్టించుకోకుండా కౌన్సిల్ ఆమోదించడం కోసమేరుపు. మాజీ మున్సిపల్ చైర్మెన్ దేశం సులోచన పారిశుధ్య సిబ్బంది వద్ద కొందరు అధికారులు డబ్బులు అడగటం సిగ్గుచేటని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు, మరోసారి ఇలా పునరావృతమయితే కౌన్సిల్ లో అధికారుల పేర్లు బహిర్గతం చేసయాల్సి ఉంటుందని, ఇప్పటికయినా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ప్రోటోకాల్ నిబంధనలు కౌన్సిల్ సభ్యులకు ఉందా లేదా అని కౌన్సిల్ సభ్యులు అడగడంతో కమిషనర్, కౌన్సిల్ సభ్యుల మధ్య కాసేపు ప్రోటోకాల్ వివాదం సాగింది. అలాగే మాస్టర్ ప్లాన్ అమలయ్యే ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించండని, ఇల్లు కట్టుకునే వారికి అనుమతులు ఇచ్చి ఇబ్బందులు పెట్టొద్దని కౌన్సిలర్ పురందర్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కౌన్సిల్ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.

విద్యుత్ ఛార్జీలపై వైసీపీ దొంగ ఏడుపులు

రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకూ విద్యుత్ చార్జీలను పెంచనేలేదని, జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నంద్యాల టీడీపీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది, వైసీపీ ప్రభుత్వానికి నాటి టీడీపీ ప్రభుత్వం అప్పగించిందన్నారు. 2014 నుంచి 2019 వరకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కరెంట్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. కానీ 2019 నుంచి 2024 వరకు ప్రజలపై రూ.35 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని విద్యుత్ శాఖలో తెచ్చిపెట్టారన్నారు. గుట్టు చప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయండని ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపారన్నారు. జగన్ ఐదేళ్ల కాలంలో కనీసం ఒక్క మెగావాట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేదన్నారు. రాష్ట్రానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ రాజకీయ నాయకుడూ చేయలేదని దుమ్మెత్తి పోశారు. విద్యుత్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత జగన్ కోల్పోయారన్నారు. విద్యుత్ చార్జీలపై జగన్ మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండిపడ్డారు.

పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : రబీలో సాగు చేసిన పంటలకు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని కోవెలకుంట్ల మండల వ్యవసాయ అధికారి నిరంజన్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రబీలో సాగుచేసిన శనగ, మినుము పంటలకు ఈనెల 31 తేదీలోపు రైతులు పంట నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు.

ప్లాస్టిక్‌ని నిషేదించి, పచ్చదనాన్ని పెంచుదాం

విజయవంతంగా ప్లాస్టిక్ నిషేధంపై మెగా ర్యాలీ

రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా..

విశాలాంధ్ర - బనగానపల్లె : నాబనగానపల్లె నాఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేదిద్దాం, పచ్చదనాన్ని పెంచుదాం అనే నినాదంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ చేపట్టిన కార్యక్రమంలో మేముసైతం అంటూ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న మెగా ర్యాలీ విజయవంతమైంది. పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని పచ్చదనాన్ని పంచాలని మంత్రి సతీమణి బీసీ ఇందిరమ్మ ఎంతో ప్రతిష్టాత్మకంగా పట్టణ ప్రజల, అన్నివర్గాల వర్తక వాణిజ్య, విద్యా సంస్థల సహకారంతో ప్రజలను చైతన్యపరుస్తూ గత నెలన్నరగా ప్లాస్టిక్ నిషేధంపై పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా 2025 సంక్రాంతిలోగా ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధించి ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత బ్యాగులు, కప్పులను వాడేలా చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా పట్టణ ప్రజలకు అవగాహన పెంచేందుకు శనివారం ఉదయం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణాలు ర్యాలీలో పాల్గొని తమ తమ సంఘీభవాన్ని ప్రకటించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు బిసి ఇందిరమ్మ చేపట్టిన ప్లాస్టిక్ నిషేధంపై బీసీ ఇందిరమ్మ చేపట్టిన ఉద్యమానికి ప్రజల్లో ఎంతో చైతన్యం వచ్చిందని ఇంద్రమ్మ సేవా స్ఫూర్తిని కొనియాడారు. బనగానపల్లె పట్టణంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ర్యాలీలో అన్ని వర్గాల వర్తక వాణిజ్య సంస్థల యజమానులు, ప్రభుత్వ,ప్రయివేటు ప్రాథమిక ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఇంట ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థినివిద్యార్థులు, పొదుపు మహిళల పాల్గొని ప్లాస్టిక్ నిరోధిద్దాం, పచ్చదనాన్ని పెంచుదాం అంటూ ప్లే కార్డులను ప్రదర్శిస్తూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఇంటి వద్ద నుంచి ఆస్థానం ,పెట్రోల్ బంకు, పోలీస్ స్టేషన్ మీదుగా కాలేజీ గ్రౌండ్ చేరుకొని అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభలో ప్రజల హాజరైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ చేపట్టిన ప్లాస్టిక్ రహిత బనగానపల్లె, నా ఆరోగ్యం...నా బనగానపల్లె కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ప్రతినబూనారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై, పచ్చదనం పెంచడంపై పలు విద్యాసంస్థల విద్యార్థినివిద్యార్థులు నిర్వహించిన నాటకం, నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీ రామనాథ్ రెడ్డి నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, సర్పంచ్ తులసి రెడ్డి,రాయలసీమ సలాం,ఉప సర్పంచ్ బురానుద్దీన్,అత్తర్ కలం,కటిక వాణికుంట బాల రాజు, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, టీచర్ నాగ రాజు, డి.ఎస్.పి శ్రీనివాసులు, ఆర్డీవో నరసింహులు,ఎంపీడీవో రమణ, ఈ ఓ ఆర్ డి బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, రిటైర్డ్ ఎం ఈ ఓ ఐ వి పక్కి రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, టీచర్ నాగరాజు, సీఐ మంజునాథ రెడ్డి, ప్రవీణ్ కుమార్ , ఎస్సై దుగ్గిరెడ్డి మహిళలు విద్యార్థులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మున్సిపాలిటీలో పాత కార్మికులను కాదని వారి స్థానంలో కొత్తవారిని నియమించాలన్న ప్రస్తావన సరికాదని దానికి తాము అంగీకరించమని వైకాపా కౌన్సిలర్లు స్పష్టం చేశారు. శనివారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీలోని సమావేశ భవనంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ రామలింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వైకాపా కౌన్సిలర్లు అన్ని అంశాలకు ఆమోదం తెలిపి పాత కార్మికుల స్థానంలో కొత్తవారిని నియమించే ఏడో అంశానికి అంగీకరించమని తెలియజేస్తూ మున్సిపల్ కమిషనర్ కిషోర్, చైర్మన్ రామలింగారెడ్డి కు వినతి పత్రం అందజేశారు. అత్యవసరంగా కౌన్సిల్ లో శేఖర్, ప్రశాంత్ అనే వారిని రోజువారి వేతనం కింద నియమించాలని మున్సిపల్ అధికారులు సభ దృష్టికి తేగా అందుకు కౌన్సిలర్లు అభ్యంతరం చెప్పారు. ముందుగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పాత కార్మికులను యధావిధిగా ఉద్యోగంలో కొనసాగించిన తర్వాత కొత్తవారిని నియమించుకోవాలని సూచించారు.నాలుగు నెలలుగా మున్సిపాలిటీ కార్మికులకు జీతాలు ఇవ్వలేదని వెంటనే జీతాలు ఇవ్వాలని కమిషనర్ కిషోర్‌ను కోరారు. కమిషనర్ స్పందిస్తూ నిబంధనల మేరకు నడుచుకుంటామని తెలియజేశారు.వైస్ చైర్మన్లు మాదం మరియమ్మ నాయబ్ రసూల్, కౌన్సిలర్లు గోట్లురు సుధాకర్ రెడ్డి, హుస్సేన్ భాష, వరాలమ్మ, రాధమ్మ, సింగం భాగ్యలక్ష్మి, డాక్టర్ సుధామణి, వరప్రసాద్ రెడ్డి, నరసింహులు, బద్రి సుధామణి, చిట్టి బోయిన వెంకటసుబ్బమ్మ, అంబటి స్వరూప, కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, మున్సిపాలిటీ అధికారులు బాలస్వామి, టిపిఓ వాణి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హాయంలోనే ప్రజలపై విద్యుత్ భారాలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : గత ఐదేళ్ల వైసిపి పాలనలోనే రాష్ట్రంలో ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం జరిగిందని అది ప్రజలందరికీ తెలుసు అని అది మరచి టీడిపి పై బురద చల్లడం సరైనది కాదని మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అనేక విధాలుగా ప్రజలపై భారాలు మోపి నేడు ఏమి తెలియనట్లు టిడిపి పై నిందలు మోపుతూ నిరసనలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, టిడిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు షకీల్ అహ్మద్, కౌన్సిలర్స్ భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపు పాపం వైసీపీదే..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కరెంటు ఛార్జిల పెంపు పాపం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దే అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం ఆమె ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఆళ్లగడ్డలో మాజీ ఎమ్మెల్యే కరెంటు చార్జీల పెంపు గురించి ర్యాలీ చేస్తూ ఏడిఈ ఆఫీస్ లో వినతి పత్రం ఇవ్వడం అనేది చాలా ఆశ్చర్యకరంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం లోనే కరెంటు చార్జీల పెంపు తొమ్మిది సార్లు పెంచడం జరిగిందని మళ్లీ మీరే ఈరోజు కరెంటు చార్జీలు పెంపు గురించి మాట్లాడుతుంటే చాలా వింతగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు ఇప్పటికైతే పెంచలేదని రాబోయే రోజుల్లో కూడా పెంచదన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అప్పులపాలు చేసిన ఏకైక మొట్టమొదటి ప్రభుత్వం ఏదంటే అది వైసిపి ప్రభుత్వంఅని ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం టీడీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పని చేస్తున్న దినపత్రిక విశాలాంధ్ర

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న ఏకైక దినపత్రిక విశాలాంధ్ర దినపత్రికని ఆర్ అండ్ బి శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నంద్యాల జిల్లా స్టాపర్ ఉస్మాన్ భాష, బనగానపల్లె రిపోర్టర్ గుండం హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 సంవత్సరం విశాలాంధ్ర క్యాలెండర్‌ను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆవిష్కరించి కేక్ కట్ చేయడం జరిగింది. మంత్రి నివాసంలో మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సర్పంచ్ యడమకంటి తులసి రెడ్డి, నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ నాయక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూషణ, గడ్డం నాగేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, కైప రఘునాథ్ రెడ్డి, కొడుదుల పుల్లారెడ్డి, శంకేశ్వర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, నారాయణరెడ్డి, నియోజవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు రాయలసీమ సలం, ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి, సర్పంచ్ బెడుదల మహేశ్వర్ రెడ్డి , కైప రఘునాథ్ రెడ్డి, బీసీ మదన్ భూపాల్ రెడ్డి, కటికనుకుంట బాలరాజు , శరత్ బాబు ,రామశేఖర్, ఇస్మాయిల్ ఖాన్, గుండం విజయ నాగేశ్వర్ రెడ్డి , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్లా , వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, సత్యనారాయణ, అమీర్ , సాదిక్ దాదా, పిపి మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-చాగలమర్రి : అన్నమయ్య జిల్లాలోని గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోపై దాడికి పాల్పడిన వారిని కఠినం గా శిక్షించాలని చాగలమర్రి ఎంపీడీవో రాజేంద్రప్రసాదు సిబ్బంది డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్న భోజన సమయంలో మండల పరిషత్ సిబ్బంది, కార్య దర్శులు నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీవోపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : అన్నమయ్య జిల్లాలోని గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంపీడీవో మహబూబ్ ఖాన్, సిబ్బంది డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీవోపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీవో గణేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాములపాడు : అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ప్రజా పరిషత్ నందు ఎంపిడిఓ జవహర్ బాబు మీద విధులలో ఉండగా విధులను ఆటంక పరుస్తూ ఆటవిక దాడి చేసిన ఎంపీపీ కుమారుడు సుదర్శన్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని పాములపాడు ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కలిసి శనివారం కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది మరియు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 29, డిసెంబర్ 2024

నిధులున్నా.. అభివృద్ధి ఏది?

- కౌన్సిల్ బడ్జెట్ సమావేశం రసాభాస
- సమావేశంలో కౌన్సిలర్ల మండిపాటు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు నగర పంచాయతీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం రసాభాసగా ముగిసింది. శనివారం నగర పంచాయతీ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో కమిషనర్ నాగరాజుతో పాటు వైస్ చైర్మన్ పీఎస్ అస్లాం, రెండవ వైస్ చైర్మన్ బోయ లక్ష్మన్న, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. ముందుగా ఎజెండాలోని అంశాలను అధికారులు చదివి వినిపిస్తుండగా స్థానిక టీడీపీ కౌన్సిలర్ సురేష్ అభ్యంతరం తెలిపారు. ప్రతిసారి కౌన్సిల్ సమావేశంలో ఎజెండా కాపీ చేతికిచ్చి తూతూ మంత్రంగా సమావేశం నిర్వహించి, చేతులు దులుపుకుంటున్నారని పాలకవర్గంపై మండిపడ్డారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు వాటి ఖర్చు వివరాలు తెలిపిన తర్వాతనే సమావేశం ప్రారంభించాలని రేమట సురేష్ పట్టు పట్టాడు. దీంతో కమిషనర్ కలగజేసుకొని 14వ ఆర్థిక సంఘం నిధులు ఎనిమిది కోట్లు, 2023-24 ఆర్థిక సంఘం నిధులు రూ.2 కోట్లు పైగా ఉండగా, రూ.16 లక్షలు మాత్రమే ఖర్చు చేశామని, గత అధికారుల నిర్లక్ష్యంతో నిధులను సక్రమంగా వినియోగించుకోలేదని తెలిపారు. దీంతో టిడిపి కౌన్సిలర్ సురేష్, టీడీపీ కోఅప్షన్ సభ్యులు పుట్టపాసం రామాంజినేయులు, వైసీపీ కౌన్సిలర్ దస్తగిరి మాట్లాడుతూ అభివృద్ధి చేయలేని పాలకులు, అధికారులు ఎందుకని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి నుండి ఇలాంటి తప్పిదాలు జరగవని చైర్మన్, కమిషనర్ కౌన్సిలర్లకు నచ్చి చెప్పడంతో వారి శాంతిచ్చి సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మావతి, మహేశ్వరి, ఉరుకుందమ్మ, బుడ్డంగిల్, ఖలీల్, బజారి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషిచేస్తాం

విశాలాంధ్ర - ఓర్వకల్లు: కాల్వబుగ్గ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపి అధ్యక్షుడు, టీటీడీ బోర్డు కమిటీ సభ్యుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన బుగ్గ రామేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ఈవో మద్దిలేటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో వారికి ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు కళ్లే లక్ష్మి నారాయణ శర్మ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచ నాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని గత ప్రభుత్వంలో ఆలయాన్ని అభివృద్ధి చేయలేదని కూటమి ప్రభుత్వంలో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు,

టీడీపీ నాయకులు ఎం.గోవిందరెడ్డి, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మణరావు,పాలకొల్లు సుధాకర్ రెడ్డి, నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి నంద్యాల జిల్లాటీడీపీ మైనారిటీ ఉపాధ్యక్షలు ఖాజామియ్య, కల్వబుగ్గ దేవస్థానం మాజీ చైర్మెన్ చంద్ర పెద్ద స్వామి, రాంభూపాల్ రెడ్డి, లక్ష్మీకాంతా ఒడ్డి, మధు, రామచంద్రుడు, హుసేన్ సర్కార్, పుడిచర్ల శివుడు, సూర రాజన్న, వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - వెల్దుర్తి: స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారు మంచి, సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. యువతకు ఉపాధిలేక దేశంలో ప్రతి రోజు 40 నుంచి 45 మంది వరకు నిరుద్యోగులు స్వయం 10 కోట్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని,నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయన్నారు. విద్యా, వైద్యంఉపాధి, భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులుగా గుర్తించిన విద్య వ్యాపారంగా మారిందని, వైద్యం మాఫియా వల్ల అందరికీ అందడంలేదనితెలిపారు. అనంతరం ఏఐ వైఎఫ్ నూతన కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షులు ఆనంద్, ఉపాధ్యక్షుల శేషు, కార్యదర్శి సూర్య, సహాయ కార్యదర్శి ఎల్లశేఖర్, కోశాధికారి సురేష్ యాదవ్, 11 మంది నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మండల పరిధిలోని కొమ్ము చెరువు ఆంజనేయస్వామి గుడి దగ్గర చెట్టుకు వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై సునీల్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు కర్నూలు నగరం గీతా నగర్కు చెందిన ఉప్పరి శివన్న (57) మానసిక స్థితి సరిగ్గా లేదు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వచ్చి కొమ్ము చెరువు ఆంజనేయ స్వామి గుడి దగ్గర చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుడి భార్య ఉప్పర పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పేదలకు అండగా.. సీపీఐ జెండా : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆలూరు: నియోజకవర్గం కేంద్రంలో సీపీఐ శత జయంతి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సిద్దేశ్వర కాలనీలో జెండా ఆవిష్కరించారు, అనంతరం ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్లో జెండా ఆవిష్కరించి, అనంతరం గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి మాట్లాడుతూ, సీపీఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో ఆవిర్భావించి నేటికీ వందేళ్లల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా శతజయంతి వార్షికోత్సవం జాతీయ పిలుపులో భాగంగా సంవత్సరం కాలం పాటు పల్లె పల్లెల్లో ఎర్రజెండా ఎగరవేసి సీపీఐ పోరాట చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని, బ్రిటిష్ సామ్రాజవాదులను ఈ దేశం నుండి తరిమేవేసేందుకు సాగిన స్వతంత్ర సమరశీల పోరాటంలో పార్టీ అశేషా త్యాగాలను చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, హొళగుంద మండలం కార్యదర్శి మారెప్ప, రంగన్న, రైతు సంఘం మండల కార్యదర్శి చాపల గోపాల్, సీపీఐ సీనియర్ నాయకులు ఎర్రస్వామి, సిద్దేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి సిద్ధలింగ, ఏఐఎస్ఎఫ్ బాష, మహిళా సంఘం నాయకురాలు తులసమ్మ, లక్ష్మి, పెద్దహోతూర్ శాఖ కార్యదర్శి రాముడు, వన్నూరు వలి, భీమన్న, హమాలి సంఘం నాయకులు రామన్న, గోవిందు, రామంజి, నాగరాజు, పాండు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: పట్టణంలో ఎన్టీఆర్ కాలనీలలో సీపీఐ సీనియర్ నాయకులు బి.బజారి పార్టీ జండా ఆవిష్కరణ చేయగా పట్టణ కార్యదర్శి రంగన్న, మంత్రాలయం నాయకులు భాస్కర్ యాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి సమయుల్లా, నాయకులు దాదావలి, మాలిక్, విజేంద్ర, మల్లికార్జున్ గౌడ్, పాల్గొన్నారు.

ఆదోని రూరల్: శనివారం మండలంలోని కొత్తూరు గ్రామంలో మాజీ సర్పంచ్ హనుమంతు, దొడ్డనగేరి గ్రామంలో ఉరుకుందు సీపీఐ జెండా ఆవిష్కరణ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు, ఏఐటీయూసీ ఆదోని పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్లు పాల్గొన్నారు.

ఆస్పరి : పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని పుప్పాల దొడ్డి, బిల్లేకల్లు, కైరుప్పల, కల్లపర్రి, దొడగొండ, నగరూరు, తురువగల్లు, పుట్టుకలమర్రి గ్రామాలలో సీపీఐ శతజయంతి వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బి.గిడ్డయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సీపీఐ సీనియర్ నాయకులు ఆంజనేయ, సుంకన్నలు సీపీఐ పతకాలను ఆవిష్కరించారు.

ప్రజా సమస్యలపై అహర్నిశలు పోరాడే ఎర్రజెండా పార్టీ సీపీఐ

మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేసిన దాత ఎద్దుల మహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - కోడుమూరు: పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన అనునిత్యం వారి సమస్యలపై గొంతు ఎత్తి చాటుతూ అహర్నిశలు పోరాటాలు సాగించే పార్టీ సీపీఐ అని శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రధాన సేవకుడు ఎద్దుల మహేశ్వరరెడ్డి అన్నారు. పార్టీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రధాన సేవకుడు, దాత ఎద్దుల మహేశ్వరరెడ్డి మహిళా కార్మికులకు అరుణ వర్ణం చీరలను పంపిణీ చేశారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగాశనివారం పట్టణంలోని స్థానిక వెల్దుర్తి రోడ్డు నందు ఉన్న ఎద్దుల నారాయణరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, నాయకులు రాజు, శేషుకుమార్, మద్దూరు రాముడు, ఏఐఎస్ఎఫ్ రంగస్వామిల ఆధ్వర్యంలో ఎద్దుల మహేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు ఎద్దుల సుజాతమ్మ, ఎద్దుల మల్లేశ్వరమ్మల చేతుల మీదుగా మహిళా కార్మికులకు ఎరుపు రంగు చీరలు పంపిణీ చేశారు. పసుపు-కుంకుమ కింద కార్మిక మహిళలకు ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణిరెడ్డి, శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు లలితమ్మ, జిల్లా మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు విజయ భారతి, కోడుమూరు పట్టణ 20 వార్డు సభ్యురాలు రాజేశ్వరి, శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎద్దుల మహేశ్వరరెడ్డితో పాటు మహిళా సభ్యులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాత ఎద్దుల మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు,కార్మికులకు అండగా నిలుస్తూ,ప్రజా సమస్యలపై అహర్నిశలు పోరాడే ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ మహిళా సభ్యులు పరిమళ, గీతమ్మ, గుంతకంటి రాఘవేంద్రమ్మ, సుజాతమ్మ, యశస్విని, పద్మావతి, శ్రీలత, ఎద్దుల సూర్యరెడ్డి, పెనుమాడ రాజశేఖర్, ఎల్ఐసి తిమ్మారెడ్డి,ఎస్టి దామోదర్, మధు, వేణుగోపాల్, గంగాధర్, వెంకటేశ్వరరెడ్డి, గుజిరి వెంకటస్వామి ఆచారి, విజయసారథి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మధు, హమాలి కార్మిక సంఘం నాయకులు బజారి, సుంకన్న, కృష్ణ, బజారి, ఏడుకొండలు, నాగరాజు, అంజి, రాముడు, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగరంలోని 13, 16, 17 వార్డుల్లో సీపీఐ శతవార్షికోత్సవాల జెండావిష్కరణ జరిగింది. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప 13 వా వార్డులో జెండావిష్కరణ చేశారు. ముందుగా ఆర్ఎస్ సర్కిల్ నుండి శ్రీ రామ టాకీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. బంగారు పేట మాజీ కార్పొరేటర్ ఎస్.గిడ్డమ్మ, సీనియర్ నాయకులు మద్దిలేటి జెండాను ఆవిష్కరించారు. నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, సి.మహేష్, కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్, సోమన్న, మహిళా సమైక్య నగర జిల్లా కార్యదర్శులు పి.శ్రావణి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.శ్రీనివాసులు, యు.కారుమంచి, శాఖా కార్యదర్శులు రామాంజనేయ గౌడ్, నీలకంటప్ప, కుమార్, బాబయ్య, నగర నాయకులు వెంకటేష్, కృష్ణ, మహేష్, అంజన్న, మహిళా సంఘం నాయకులు సులోచనమ్మ, స్వామి రెడ్డి నగర్ లక్ష్మి, వెంకటేశ్వరమ్మ, ఆదిలక్ష్మి, శైలజ, డప్పు కళాకారులు మాణిక్యం, గుండ్లకొండ పెద్దయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

హెూదాను మరిచి మాట్లాడడం సబబు కాదు

- అభివృద్ధికి కౌన్సిల్ అడ్డు కాదు
- అత్యవసరంగా ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తు పనులు చేపట్టండి

విశాలాంధ్ర- ఆదోని: పట్టణాభివృద్ధికి కౌన్సిల్ సభ్యులు అడ్డుకాదని మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్ బాలాజీ, 36వ వార్డు కౌన్సిలర్ సందీప్‌రెడ్డి, కౌన్సిలర్ ఫయాజ్అహ్మద్ అన్నారు. శనివారం కౌన్సిల్ సమావేశ భవనంలో 84 అంశాలతో కూడిన అజెండా, రెండు టేబుల్ అజెండాలతో చైర్‌పర్సన్ శాంత అధ్యక్షతన సమావేశం జరిగింది. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే స్థాయిలో ఒక్క రూపాయ తీసుకోరాని పార్థసారధి వైసీపీ కౌన్సిల్ సభ్యులు అభివృద్ధిని అడ్డుకుంటు న్నారని ప్రతి కౌన్సిల్‌లో మమ్మల్ని విమర్శించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వైస్ చైర్మన్ నరసింహులు అన్నారు. పట్టణాభివృద్ధిలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలు, బసాపురం ఎస్ఎస్‌ట్యాంక్ మరమ్మత్తుల కోసం, మరుగుదొడ్ల నిర్మాణం కోసం కోట్లాది రూపాయల పనులను కౌన్సిల్‌లో ఆమోదించి వైసీపీ కౌన్సిల్‌తోనే అభివృధి సాధ్యమని వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు అన్నారు. తమ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే కౌన్సిలర్లు కూర్చునే రూమ్‌కి చట్టంలో లేదని తాళాలు వేశారే, కౌన్సిల్ సమావేశంలో ఆమోదమైన అంశాలను కౌన్సిల్‌లోనే మినిట్స్ బుక్‌లో నమోదు చేయకుండా ఇష్టా రాజ్యంగా చైర్‌పర్సన్ వ్యవహరించడం ఏ చట్టంలో వుందన్నారు. మాకో చట్టం మీకో చట్టమా, దీనిపై మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్ సమాధానం ఇవ్వాలని కౌన్సిలర్ సందీప్‌రెడ్డి డిమాండ్ చేశారు. కూరగాయాల మార్కెట్‌లో సుంకం వసూలు చేసేందుకు వేలాలు దక్కించుకున్న గుత్తేదారుడు వీరేష్ నిబంధనల ప్రకారం ఉత్తర్వులు ఇచ్చిన మూడు రోజుల్లో 50శాతం చెల్లించాల్సి వుండగా, ఏ చట్టంలో వుందని అధికారులు, చైర్‌పర్సన్ ఐదు నెలల పాటు పట్టించుకోకపోవడానికి కారణాలు కౌన్సిల్‌కు చెప్పాల్సిన అవసరం వుందని కౌన్సిలర్లు సందీప్‌రెడ్డి, నరసింహులు డిమాండ్ చేశారు. తప్పుడు సమాచారంతో ట్యాక్సులు కట్టలేని కౌన్సిలర్లు, బంధువుల పేర్లను కౌన్సిల్‌లో చదివి వినిపించడం, డోర్లు వేయండని చెప్పడం ఎమ్మెల్యే తన హెూదాను మరిచి మాట్లాడుతున్నారని కౌన్సిలర్ పద్మ అన్నారు. ట్యాక్సులు చెల్లించలేదని ఎమ్మెల్యే కౌన్సిలర్ల పేర్లు చదివేటప్పుడు, అధికారులు స్పందించి సమాచారం తప్పుగా వుందని చెప్పాల్సిన బాధ్యత అధికారులపై వుందని కౌన్సిలర్ బాలాజీ సూచించారు. నిజాముద్దీన్ కాలనీలో మరుగుదొడ్లు నిర్మాణానికి కేటాయించిన నిధులతో వెంటనే పనులు ప్రారంభించేలా అధికా రులు చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ ఫయాజ్అహ్మద్ కోరారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంకు ప్రస్తుత స్థితిపై అధికారులు కౌన్సిలర్ల దృష్టికి తీసుకొచ్చిన పాపానపోలేదని, ఎమ్మెల్యేకు భయపడి అధికారులు కౌన్సిలర్లు పిలిచిన రావడం లేదని వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు అన్నారు. వేసవి కాలాన్నీ దృష్టిలో వుంచుకొని ఎమర్జెన్సీగా బసాపురం ఎస్ఎస్ ట్యాంకు మరమ్మత్తులు చేపట్టి, అదే విధంగా శాశ్వత పరిష్కారంగా పనులు చేపట్టాలని 36వ వార్డు కౌన్సిలర్ సందీప్‌రెడ్డి అధికారులను కోరారు. అజెండాలో మొదటి అంశాన్ని వాయిదా వేసిన వైకాపా కౌన్సిలర్లు అభివృద్ధికి అడ్డుపడడం లేదా అంటూ బీజేపీ మద్దతు వార్డు మెంబర్ చిన్న ప్రశ్నించారు. పట్టణంలోని పలువార్డులతో పాటు ప్రధాన అంశాలపై కౌన్సిల్‌లో సభ్యులు కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణ, ఎంఈ, డీఈ, ఏసీపీ, టీపీఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - దేవనకొండ: ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా 16వ మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.రవికుమార్, రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికై, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందన్నారు. స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ ను పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ నందు ప్రారంభం కాబోతున్న నూతన పరిశ్రమల్లో స్థానిక యువతకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉపాధి చూపించాలన్నారు. వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సై, కానిస్టేబుల్ గ్రూప్ వన్, టు నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ సాధన కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని సమరశీల పోరాటాలు కొనసాగించడానికి డిసెంబర్ 30,31 తేదీన కర్నూల్ నగరంలో జరిగే ఏఐవైఎఫ్ 16వ జిల్లా మహాసభలు చర్చావేదిక కానున్నాయన్నారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు రాహుల్, నరేష్, మహబూబ్ బాష, భాస్కర్, నరసింహులు, అశోక్, రమేష్, మద్దిలేటి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని ఆయుధ అక్షరమే విశాలాంధ్ర

విశాలాంధ్ర- చిప్పగిరి: సమాజంలో ప్రజా సమస్యలపై అలుపు ఎరుగని ఆయుధ అక్షరమే విశాలాంధ్ర దినపత్రిక అని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే విరుపాక్షి స్వగృహంనందు విశాలాంధ్ర దినపత్రిక 2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసిన విశాలాంధ్ర దినపత్రిక అని ఆయన కొనియాడారు. విశాలాంధ్ర దినపత్రిక నూతన క్యాలెండర్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ తాలూకా ఉపాధ్యక్షులు, విశాలాంధ్ర విలేఖరి తిమ్మప్ప, ఎమ్మెల్యే సోదరుడు బుసినే వెంకటేశులు, మండల మాజీ కన్వీనర్ బెల్డోన ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని స్థానిక చదువుల రామయ్య భవనంలో నేడు రక్తదానం శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ 99 ఏళ్లు పూర్తి చేసుకుని, వందేళ్లలోకి అడుగుపెట్టిన సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, సానుభూతిపరులు రక్తదాన శిబిరంలో పాల్గొని ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

30న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈనెల 30 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రైతులు ఈకేవైసి తప్పనిసరి

విశాలాంధ్ర - వెల్దుర్తి: మండల కేంద్రంలో సహకార సంఘం నందు సభ్యత్వం, రుణాలు తీసుకున్న రైతులందరూ వారు, వారి గ్రామాల సచివాలయాల దగ్గర అగ్రికల్చర్ అసిస్టెంట్‌తో ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సీఈఓ రామకృష్ణుడు తెలిపారు. పొలం పాసు పుస్తకం, ఆధార్కార్డు, లేదా ఓటీపీ ద్వారా ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ రామకృష్ణుడు ఓ ప్రకటనలో అన్నారు.

బహిరంగ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు: సీపీఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం నాడు వందలాది మహిళా కార్మికులతో చేపట్టే భారీ ప్రదర్శన, బహిరంగ సభ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, మండల కార్యదర్శి బి.రాజులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానం నుండి ప్రజానాట్యమండలి కళాకారుల డప్పుచప్పుళ్ళ మధ్య ఎర్రదండు నృత్యం చేస్తూ, ఎర్రచీరలు ధరించిన వందలాది మహిళల ఎర్రజెండాల రెపరేపలతో సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ ప్రదర్శనగా పాత బస్టాండ్‌లోని పార్టీ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి డి.శేషకుమార్ యాదవ్, హమాలీలు పెద్ద రాముడు, బజారి తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు: 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి డాక్టర్ ఎన్టీఆర్ యునివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ 2వ, 4వ సెమిస్టర్ నర్సింగ్ విద్యార్థుల ఫలితాలను విడుదల చేసింది. ఈ ఫలితాల్లో కర్నూలు గీతాంజలి నర్సింగ్ కళాశాల విద్యార్థులకు 27 డిస్టింక్షన్స్, 55 ఫస్ట్ క్లాస్, 10 సెకండ్ క్లాస్‌ల్లో ఉత్తీర్ణత సాధించి విజయభేరి మ్రోగించినారు. కళాశాల ఉత్తీర్ణత శాతం 94శాతంతో నిలించింది. కాలేజీ టాపర్స్ గా సునీల (కేరళ), అనుకృష్ణ (కేరళ), శ్రీలేఖ, మాధవి, అనూష, అరుణలు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు కళాశాల కరెస్పాండెంట్ పెరుగు విజయ్ వర్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వసంత కుమారి, సిబ్బంది సురేఖ, నిర్మల, సంధ్యరాణి, స్వప్న లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అమరజీవి హనుమప్ప స్థూపావిష్కరణ



విశాలాంధ్ర - మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో శనివారం సీపీఐ మండల కార్యదర్శి కామ్రేడ్ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో అమరజీవి సీపీఐ హనుమప్ప స్థూపావిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా మాజీ కార్యదర్శి భీమ లింగప్ప, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నబీరసూల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు రాజ్యసహెబ్, గురుదాస్, మండల మాజీ కార్యదర్శి వలి సాహెబ్, మండల సహాయ కార్యదర్శి సుధాకర్, హనుమన్న, గ్రామ నాయకులు కోదండ రాముడు, రామాంజనేయులు, వీరాంజి, రంగస్వామి, మాజీ ఎంపీపీ మల్లికార్జున యాదవ్, టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి ధనంజయుడు యాదవ్, కుటుంబ సభ్యులు భార్య కామాక్షి, కుమారుడు శివ, విద్యుత్ శాఖ డీఈ వెంకటరంగయ్య, రవికుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 29, డిసెంబర్ 2024

శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు: విద్యార్థులకు శాస్త్రీయమైన విజ్ఞానంతో, పాటు నాణ్యమైన విద్యనందించి ఉత్తమ అభ్యాసకులుగా ఉత్తమ,దేశ పౌరులుగా చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ నిధుల కింద రూ.65 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న ల్యాబ్ రోటరీ బిల్డింగ్స్, లైబ్రరీ బిల్డింగ్స్ ఆటస్థల సామాగ్రి బిల్డింగ్స్‌కు ఉపాధ్యాయ బృందంతో పాటు, విద్యాకమిటీచేర్మేన్, గుమ్మల స్వామిరాజు అధ్యక్షతన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వేలాది మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నారని తెలిపారు. వారి సంక్షేమానికై శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించి, ఉత్తమ ప్రయోజకులుగా చేయాలనే సత్సంకల్పంతో భారీ మొత్తంలో నిధులు విద్యాశాఖకు కుటమి ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అదించే అవకాశాలు సద్వినియోగం చేసుకొని బాగా చదువు కొని ప్రయోజకులై, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీల నాయకులు డి.మల్లికార్జున, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మీసేవ ఆంజనేయులు, బొగ్గుల, నరసన్న, గుమ్మల ఆశన్న, ఎం.ఆదాము ఇమ్మానుయేల్, బొగ్గుల తిక్కన్న, జి.బుడ్డన్న, జె.దేవసాయం, సుధాకర్, సందీప్ పాల్గొన్నారు.

77 చెరువులకు నీరు నింపడంలో ఇరిగేషన్ అధికారుల వైఫల్యం

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు : ఈ ఏడాది వర్షాలు, వరదలు పుష్కలంగా ఉన్న ఉమ్మడి జిల్లాలోని 77 చెరువులు, రిజర్వాయర్లు నింపడంలో ఇరిగేషన్ అధికారులు విఫలం చెందారని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తన ఒక్కరిదే కాదని, సామాన్య ప్రజల ఆవేదనగా గుర్తు చేశారు. శనివాం కర్నూలు జిల్లా పరిషత్ మినీ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా స్థాయి సంఘ సమావేశాలను సంబంధిత అధికారులు నివేదించారు. వీటిపై జడ్పిటిసి సభ్యులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం శ్రీశైలం రిజర్వాయర్ నుంచి దాదాపు 2000 టీఎంసీల నీరు వృధా అయిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో తాగు, సాగునీటికి అవసరాల నిమిత్తం ఆరు టీఎంసీల నీరుని విలువ తీసుకోలేకపోవడం ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. జీడిపి కెపాసిటీ 4.1 టిఎంసిల కెపాసిటీ కాగా అందులో హంద్రీనీవా నుండి ఇప్పటివరకు కేవలం 0.4 టీఎంసీలు మాత్రమే నింపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇరిగేషన్ అధికారుల సమన్వయ లోపం కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు జోక్యం చేసుకొని గత సంవత్సరం చేసిన అధికారుల పనితీరును మెచ్చుకున్న చైర్మన్ ఇప్పుడు ఇలా మాట్లాడడంపై విచారం వ్యక్తం చేశారు. అనంతరం కర్నూలు ఎంపీ పత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూల్ పార్లమెంటు పరిధిలో కేంద్రీయ విద్యాలయాలు లేవని, ఆదోని కర్నూలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రతిపదను పంపితే కేంద్రంతో తాను మాట్లాడి శాంక్షన్ చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, సొంత భవనాలకు నిధులు మంజూరైన ఎందుకు నిర్మించడం లేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అధికారులు ప్రజా ప్రతినిధులను సంప్రదించడం లేదన్నారు. జడ్పీ వైస్ చైర్ పర్సన్ పి దివ్య, జెడ్పి సీఈఓ జి నాసర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ కే వెంకట సుబ్బారెడ్డి, జిల్లా అధికారులు బియ్యం అండ్ హెచ్ ఓ శాంతి కళ, వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ నాగేశ్వరావు, పీఆర్ఈ మద్దన్న పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు మన్మోహన్

విశాలాంధ్ర - కర్నూలు : దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకుని వచ్చి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహనీయుడు దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు. రిజర్వు బ్యాంకు గవర్నర్గా,ఆర్థిక మంత్రిగా, ఆ తర్వాత ప్రధానమంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు సంస్కరణలు చేపట్టి, సంక్షోభం నుంచి గట్టెక్కించడమే కాకుండా, ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత మన్మోహన్ సింగ్‌కే దక్కుతుందని టీజీ వెంకటేష్ కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో నేపథ్యంలో రాష్ట్రం విడిపోతే, రాయలసీమకు జరిగే అన్యాయాన్ని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ వివరిస్తే దానికి ఆయన స్పందిస్తూ.. వెనుకబాటుకు గురైన రాయలసీమకు అన్యాయం జరగనీయమని, అప్పట్లో ఆయన హామీ ఇచ్చారని టీజీ తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి, రాయలసీమ హక్కుల ఐక్యవేదిక కోరిన ప్రజలు పలు డిమాండ్లను నెరవేర్చి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై తన చిత్తశుద్ధిని మన్మోహన్ నిరూ పించుకున్నారని టీజీ వెంకటేష్ కొనియాడారు. మన్మోహన్ సింగ్ మృతితో దేశమే కాకుండా, ప్రపంచం ఓ అత్యుత్తమ ఆర్థిక వ్యక్తను కోల్పోయిందని టీజీ వెంకటేష్ అన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలో మెరిసిన ఎస్ఎన్ఎస్ స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: రాష్ట్ర స్థాయి అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో విజయవాడ కృష్ణలంకా గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో ఇటీవల జరిగిన పోటీలో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన ఎస్ఎన్ఎస్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి కేఎండీ వలి 74 కేజీల విభాగంలో సత్తా చాటి కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రధానో పాధ్యాయులు కె.శోభ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి మెరిపించిన 9వ తరగతి విద్యార్థి వలిని అభినందించారు. పోటీ ఎన్నికకు కృషి చేసిన పీఈటీ అస్లాంను ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులో రాణిస్తే ఉన్నతమైన స్థానానికి చేరుకుంటారన్నారు. ఉపాధ్యాయులు హరికృష్ణ, మోహన్, యాదవ్, రామాంజనేయులు, పీఈటీ ఎండీ అస్లాంలు పాల్గొన్నారు.

వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపీ శర్మ ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు కుంకుమార్చన నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు కర్నూలు, నంద్యాల ,ప్రకాశం ,కడప, జిల్లాల నుంచి భక్తులు చేరుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. పూజలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

విశాలాంధ్ర - మద్దికెర : డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని శనివారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీకాంత్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ రూ.2100 కోట్లు వసతి దీవెన రూ.1480 కోట్లు విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు విద్యాసంస్థలకు రాలేదని విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాల యాజమాన్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు ప్రభుత్వం నుంచి రాలేదని, విద్యార్థులను పరీక్షలకు హాజరు కానివ్వకుండా ఉంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తిమ్మన్న, రాము, వేణు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి విద్యార్థికి స్టైఫండ్ ఇవ్వాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: నర్సింగ్ చదువుతున్న ప్రతి విద్యార్థికి స్టైఫండ్ తక్షణమే ఇవ్వాలని కోరుతూ శనివారం పట్టణంలో పద్మావతి కళాశాల నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు పీడీఎస్‌వో, డీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ డీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దానాపురం ఉదయ్ మాట్లాడుతూ నర్సింగ్ చదువుతున్నటువంటి ప్రతి ఒక్క విద్యార్థికి స్టైఫండ్ ఇంతవరకు అందలేని పరిస్థితి ఏర్పడింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ చదువుతున్న విద్యార్థులందరికీ తక్షణమే స్టైఫండ్ ఇవ్వాలని డీఎస్ఎఫ్, పీడీఎస్ఓ విద్యార్థి సంఘాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అప్రెంటిషిప్ పేరుతో ఫ్రీగా పని చేయించుకుంటూ విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం సరైన పద్ధతి కాదన్నారు, తక్షణమే మెడికల్ చదువుతున్నటువంటి విద్యార్థి సమస్యలు పరిష్కారం చేయాలనే కోరుతున్నాము. అనంతరం సబ్ కలెక్టర్ కు మంత్రి మౌర్య భరద్వాజ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ వైఎస్ వీరేష్ పిడిఎస్ఓ తరుణ్, లిఖిత,మమత,ఈరమ్మ, మేఘన డిఎస్ఎఫ్ నాయకులు అమృత,అశ్విని, అఖిల తదితరులు పాల్గొనడం జరిగింది.

అంతర్ జిల్లాల దొంగలు అరెస్టు

విశాలాంధ్ర- ఆదోని క్రైం: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదోని డీఎస్పీ పర్యవేక్షణలో రాష్ట్రంలోని జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.6.24లక్షలు నగదుతో పాటు, 80 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఒకటవ పట్టణ సీఐ శ్రీరామ్ తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ సోమన్న, సీఐ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత ఆరు నెలలుగా పెండింగ్‌లో వున్న దొంగతనాల కేసుల్లో భాగంగా బ్యాగులు ఎత్తుకోపోవడం, ఇంట్లో దొంగతనాలు, మభ్య పెట్టి దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై గట్టి నిఘా పెట్టి రాష్ట్రంలోని కడప, నంద్యాల, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో నిఘా వుంచగా రాబడిన సమాచారం మేరకు ఆదోని తిమ్మారెడ్డి బస్టాండులో గోవిందరాజులు, ఎరుకలి బండి చిన్నలను అరెస్టు చేసి దొంగలించిన సొత్తుతో పాటు నగదు స్వాధీనం చేసుకొని విచారించడం జరిగిందని తెలిపారు. ఆదోని, జిల్లాలోని పోలీస్‌స్టేషన్‌లో వున్న దొంగతనాల కేసులలో ముద్దాయిల నుండి రూ. 6.24లక్షలతో పాటు 80 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. దొంగతనాల కేసులో పరారీలో వున్న మరో ఇద్దరు దొంగలు శివ, లక్ష్మిలను త్వరలోనే అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు. కేసు ఛేదనలో ఎస్ఐ రామస్వామి, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో కానిస్టేబుల్ రంగస్వామి, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఎల్ పీఓ షేక్ నూర్జహాన్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సంపద సృష్టి కేంద్రాలు అందుబాటులోకి తీసుకోరావాలన్నారు. ఇంటింటి సర్వే పగడ్బంధీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద బోర్డు ఏర్పాటు చేసి మరుగుదొడ్డి కూర్చుంటే జరిమాన విధిస్తామని దండోరా వేయించాలన్నారు. గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారాన్ని వేస్తే హోటళ్ల యజమానులకు నోటీసులు జారీ

చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీడీఓ జయరాముడు, ఆదోని ఈఓఆర్డి జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శిథిలావస్థ కల్వర్టుల పునర్నిర్మాణానికి చర్యలు

- రహదారులపై మురుగునీరు రాకూడదు
- పూడికతీత పనుల్లో ఆలస్యంగా చేయొద్దు
- నగరపాలక సంస్థ ఎస్.రవీంద్ర బాబు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలో శిథిలావస్థకు చేరిన కల్వర్టుల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన బుధవారపేటలోని పలు కాలనీల్లో పర్యటించారు. స్థానికులతో కలియతిరిగి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేపల గుంత మైదానంలో చేపట్టిన గ్రావెల్, నడకబాట వంటి అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజల ఉపయోగార్థములోకి తీసుకోరావాలని ఆదేశించారు. కాలువల్లో నీరు ప్రవాహానికి తక్కువ సామర్థ్యం ఉన్న కల్వర్టుల పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. కొళాయి కనెక్షన్ల కోసం రహదారులపై తీసిన గుంతలపై ప్యాక్ వర్క్ పనులు చేపట్టాలని సూచించారు. పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. క్రమం తప్పకుండా ప్రతీ మురుగు కాలువలో పూడికతీత పనులు చేపట్టాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ మురుగునీరు రహదారులపైకి రాకూడదని కమిషనర్ పేర్కొన్నారు. అదేవిధంగా కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, ఆహర రుచి, పరిసరాల శుభ్రతపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, ట్రైనీ ఏఈ రాంమోహన్, శానిటేషన్ ఇంస్పెక్టర్ రమేష్ బాబు, పాల్గొన్నారు.

భవనాల మరమ్మతులకు నిధులు మంజూరు

విశాలాంధ్ర - కృష్ణగిరి: సాంఘిక సంక్షేమ ఎస్సీ హాస్టల్ భవనాలకు మరమ్మతులను చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ కింద నిధులు మంజూరైనట్లు ఆర్డబ్ల్యూఎస్ డీఈ మహబూబ్ ఖాన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎరుకలచెరువు, కంబాలపాడు ఎస్సీ హాస్టలను సందర్శించి వాటికి సంబంధించిన ఎస్టిమేషన్ కొలతలను తీసుకోవడం జరిగింది. అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ కంబాలపాడు ఎస్సీ హాస్టల్లో 12 గదులు ఉన్నాయన్నారు. మొత్తం స్లాబ్ తీసేసి మరమ్మతులు చేయాలన్నారు. కిచెన్ రూమ్, తలుపులు కరెంటు వైరింగ్, సేఫ్టీ ట్యాంక్, డ్రైనేజీ పెయింటింగ్ తదితర వాటికి 92.33 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఎరుకల చెరువు ఎస్సి హాస్టల్‌కు వాటర్ ట్యాంక్, కిచెన్ షెడ్, లెట్రిన్ బాత్రూం రూమ్స్, కరెంటు వైరింగ్ పెయింటింగ్ తదితర వాటికి 37.6 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఉన్న తదితరులు ఆదేశాలతో త్వరలోనే టెండర్ల ద్వారా పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరినాథ్, వార్డెన్ వెంకటేశ్వర్లు, కమాటీలు తదితరులు పాల్గొన్నారు.

బాల అకాడమీలో కాషాయ రంగు ఆక్టివిటీ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: నంద్యాల పట్టణం పార్కు రోడ్డు సమీపంలోనీ బాల అకాడమీ పాఠశాలలో రంగులు- ప్రత్యేకతలు కార్యక్రమం శనివారం కాషాయరంగు ఆక్టివిటీ పాఠశాల చిన్నారులు, ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు కాషాయ రంగు దుస్తులు ధరించి, కాషాయ రంగు వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా కాషాయరంగు ఆక్టివిటీని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలతలు మాట్లాడుతూ కాషాయ రంగును యోగులు, మునీశ్వరులు ధరిస్తారన్నారు. కాషాయ రంగు వివేకాన్ని, పెంచుతూ ఆత్మ పరిశీలన చేసుకోవడానికి సమానత్వానికి, ప్రశాంతతకు, ఉత్సాహానికి, చలాకీగా ఉండటానికి మంచి ఆరోగ్యాన్ని చేకూరుస్తుందన్నారు. పాఠశాల చిన్నారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నమర్రివీడు గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - గోనెగండ్ల: మండల పరిధిలోని చిన్న మర్రివీడు గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాలు మేరకు, సీ సీ రోడ్డు, డ్రైనేజీ ,అభివృద్ధి పనులు చేసేందుకు, ఎన్ఆర్ఈజీఎస్, క్రింద ఉపాధి హామీ పథకం కింద30 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి, బేతాళ బడేసా, గ్రామ సర్పంచ్ చంద్రన్న,మండల కన్వీనర్ నజీర్ సాహెబ్,గ్రామఅధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, కాంట్రాక్టు ఎస్ షేక్ షావలి,నాయకులు తిమ్మరెడ్డి, రాజేష్, మాజీ సర్పంచ్ రంగముని,కలసి సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్ నాయుడు, నంబర్ ముహమ్మద్, కిష్టి బాష, మద్దిలేటి నాయుడు, రాముడు, శ్రీనివాసులు, నాగులు, బడేసా నాయుడు, అక్బర్, చాంద్ బాష, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో సోమన్న పుస్తకావిష్కరణలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితో పాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న రచించిన 59 తారాజువ్వలు 60 రేపటి వెలుగులు పుస్తకావిష్కరణలు 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శనివారం విజయవాడలో కేబీఎన్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసి రెడ్డి, అవనిగడ్డ శాసన సభ్యులు

డా.మండలి బుద్ధ ప్రసాద్, పద్మశ్రీ డా.కొలకలూరి ఇనాక్, నిర్వాహకులు డా.జి పూర్ణచందు, గుత్తికొండ సుబ్బారావు, సినీ గేయ రచయి భువనచంద్ర ప్రముఖుల చేతుల మీద ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఈ పుస్తకాలు మండలి బుద్ధ ప్రసాద్, సాదనాల వేంకట స్వామి నాయుడులకు అంకితమిచ్చారు. రమారమి 6 వసంతాల కాల వ్యవధిలో 60 పుస్తకాలు రచించి,పలు చోట్ల వాటిని ఆవిష్కరించిన గద్వాల సోమన్న అవిరళ కృషిని ప్రశంసిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి.సూర్యనారాయణ, పి.బాబుశ్రీ, పత్తిపాటి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి విస్తరణకు సహకరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : దామోదరం సంజీవయ్య చెక్ పోస్ట్ నుండి నంది కొట్కూరు రోడ్డు వైపు శ్రీ సాయి గార్డెన్స్ వరకు జాతీయ రహదారి విస్తరణకు ప్రజలు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు కోరారు. శనివారం చెక్‌పోస్ట్ సమీపంలోని సంతోష్ ఫంక్షన్ నందు రహదారి విస్తరణలో భూమి కోల్పోనున్న బాధితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ, కమిషనర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం 120 అడుగుల రహదారి నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నాయని, ఏవైనా అభ్యంతరాలు, మార్పుచేర్పులు, అభిప్రాయాలు ఉంటే తెలపాలని బాధితులను కోరారు. బాధితుల అభిప్రాయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, త్వరలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. భూమి కోల్పోయిన బాధితులకు న్యాయం చేస్తామన్నారు. జాతీయ రహదారుల ఈఈ శంకర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నూతనంగా ఎన్నికైన కేసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగ రెడ్డి శనివారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. చాబోలు ఇలియాస్, తులసీశ్వర్ రెడ్డి, ఒంటెలగల భాస్కర్ రెడ్డి, కొట్టాల శివ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ సాగు నీటి సంఘాల అధ్యక్షులు రైతుల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ప్రభుత్వ టౌన్ మోడల్ హైస్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ కార్యక్రమానికి కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత గురించి పాఠశాల స్థాయి నుంచే ఉపాధ్యాయులు తరగతి గదులలో భోదించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న మండల రిసోర్స్ పర్సన్స్ చక్కగా శిక్షణా తరగతులను ఉపయోగించుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతులకు 10 మండలాల నుంచి 50 మంది మండల రిసోర్స్ పర్సన్స్, రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన కేఆర్పీ విజయభాస్కర్, ఐదుగురు జిల్లా రిసోర్స్ పర్సన్స్, కర్నూలు మండల విద్యాశాఖ అదికారులు వినోద్ విజయకుమారి, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ శివశంకర్ హాజరయ్యారు.

జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్‌గా డిప్యూటీ కలెక్టర్

విశాలాంధ్ర - కర్నూల్ వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేటర్‌గా డిప్యూటీ కలెక్టర్ పి.సింధు సుబ్రహ్మణ్యం పదవి బాధ్యతలు శనివారం ఉదయం స్వీకరించినట్లు హాస్పిటల్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సీతారామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కరించడమే సదస్సు ఉద్దేశం

విశాలాంధ్ర- క్రిష్ణగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సదస్సులలో సమస్యలను పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశమని తహశీల్దార్ దేవ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆగవేలి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. రెవిన్యూ పరిధిలో ఉన్న ప్రతి సమస్యపై దరఖాస్తులు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజశేఖర్ రెడ్డి, గ్రామ సర్వేర్, కంప్యూటర్ ఆపరేటర్లు, గ్రామటీడీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను రక్షించుకుందాం

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా ప్రతాప్ జెండర్ ఈక్వాలిటీ మీద అవగాహన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పఢావో లక్ష్యాలు దేశంలోని పౌరుల ఆలోచనా ధోరణిని మార్చే సమయంలో బాల బాలికలు అందరూ సమానమే.ఎక్కువ తక్కువ ఏమి లేదు, కష్ట పడి బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షుకుందాం వారిని ప్రోత్సహించీ, బాగా చదువు చెప్పించి, ఉన్నత విద్య బుద్దులు నేర్పించి మంచి పౌరులుగా తీర్చి దిద్దాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు, నోటు పుస్తకాలు ఉపయోగిద్దాం

విశాలాంధ్ర- బనగానపల్లె : జనవరి వేడుకలను మొక్కలతో లేదా విద్యా సామాగ్రితో జరుపుకుందాం అనే సందేశంతో కూడిన రెడ్ క్రాస్ సొసైటీ ముద్రించిన పోస్టర్లను రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లెలో మంత్రి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలను మొక్కల ద్వారా జరుపుకొని నంద్యాల జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దామని లేదా ప్రభుత్వ స్కూల్స్, హాస్టల్స్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలలో ఉపయోగపడే విధంగా జామెంట్రీ బాక్స్, రఫ్ నోట్ బుక్స్ లాంటి విద్యాసామాగ్రిని అందజేయడం ద్వారా పేద విద్యార్థులకు సహకరించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ బాష, బనగానపల్లె రెడ్ క్రాస్ కన్వీనర్ సభ్యులు సత్యనారాయణ అమ్మిరు సాదిక్ దాదా తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఆస్పరి : దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని మండల తహశీల్దార్ శివ శంకర్ నాయక్ తెలిపారు. శనివారం మండల పరిధిలోనే చిగలి గ్రామంలో గ్రామ రెవిన్యూ సదస్సును సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ రాధాకృష్ణల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు తమ భూసంబంధ సమస్యలపై ఈ సదస్సుల్లో దరఖాస్తులను అందజేసి పరిష్కరించుకునే అవకాశం ఈ సదస్సుల ద్వారా ఏర్పడిందన్నారు. భూ ఆక్రమణలు, ఫ్రీహోల్డ్, మ్యుటేషన్, 22ఏ, డీకేట్, రీసర్వే ఇతర రెవెన్యూ సమస్యలపై వినతులు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రంగస్వామి, వీఆర్వో సుధీర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.